సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4    గురువారం 14 మే 2026


# బలిజలకు ప్రాధాన్యం కల్పించాలి.

## కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్

ధర్మ వరం మే 13 సీమ వార్త.



ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలకు ప్రాధాన్యం కల్పించాలని కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలని  రాయలసీమ బలిజలకు ప్రత్యేక బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా మీకూ, వూ మీజ బలిజలకు అవకాశం కల్పించలేదు దీని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక అవకాశం కల్పించాలని కోరారు. అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లాలలో బలిజ భవన్ కు రెండు జిల్లాల్లోనూ రెండు ఎకరాల స్థలం మరియు వాటి నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలన్నారు.రాయలసీమలో బలిజలను నిరుపేదల ఎక్కువ ఉండడం వల్ల బలిజలను బీసీల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బలిజలు కీలకపాత్ర పోషించారని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# గోవా తీరంలో... సవితమ్మ జండా రెపరెపలు..!!

.....సవితమ్మ యువ సేన సంబరాలు.

....గోవా బీచ్ లో టీడీపీ జెండా తో కేరింతలు

....13 మందిని వేసవి విడిది కి గోవా పంపిన....టీం సారధి నిమ్మల శ్రీధర్.



గోరంట్ల మే 13 సీమ వార్త.

2024 లో జరిగిన ఎన్నికల్లో తెదేపా కోసం కష్టపడి పని చేసిన యువతకు వేసవి విడిది దొరికింది,మంత్రి సవితమ్మ కోసం గోరంట్ల మండల కేంద్రం లో ముమ్మర ప్రచారం చేసి,తెదేపా గెలుపులో భాగస్వాములు ఐన తెదేపా యువతకు ఆనాటి మంత్రి సవితమ్మ అభినందించారు, ఇందులో భాగంగా ఈ 13 మంది యువతకు వేసవి విడిదికి గోరంట్ల నుండి తన టీం ను నిమ్మల శ్రీధర్  గోవా కు పంపించారు.తెదేపా పార్టీ కోసం పాటు పడిన వీరికి తన సొంత నిధులతో గోవా పంపారు,అదే విధంగా గోవాలో ఎటువంటి చెడు దారిలో వెళ్లకుండా,మంచి విందు చేసి ఆనందంగా గడిపి,సముద్రం అలల్లో కేరింతలు కొట్టి జాగ్రత్తగా తమ గ్రామానికి క్షేమంగా తిరిగి రావాలని తగు జాగ్రత్తలు చెప్పి నిమ్మల శ్రీధర్ పంపించడం విశేషం.గోవా వెళ్లిన తెదేపా యువత తెదేపా,సవితమ్మ జెండాలు పట్టుకుని సముద్రపు అలల్లో కేరింతలు కొడుతూ 2024 నాటి తెదేపా గెలుపు సంబరాలు గోవాలో జరుపుకున్నారు.











# ఆకాశమే హద్దుగా ఇక పుట్టపర్తి..!!




.....పుట్టపర్తి కేంద్రంగా యుద్ధవిమానాల తయారు కేంద్రం

ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు

ఈనెల 15 న భూమిపూజ

హాజరుకానున్న కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజనాథ్ సింగ్

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు

మొత్తం యూనిట్ ఏర్పాటుకు 1000 ఎకరాల భూమి

--- 600 ఎకరాలు పరిశ్రమకు, మౌలిక వసతుల కోసం 400 ఎకరాలు

# చంద్రన్న పర్యటన ఏర్పాట్ల పల్లె..,!

పుట్టపర్తిలో సీఎం చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేద్దాం

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

సీఎం వేదిక ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.



సీమ వార్త తెలుగు దినపత్రిక

# ఆకాశమే హద్దు గా ఇక పుట్టపర్తి..!!

( పుట్టపర్తి డెస్క్ - సీమ వార్త):

పుట్టపర్తి కేంద్రంగా జెట్( యుద్ధవిమానాల తయారీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలను కల్పించనున్న సంగతి విదితమే. మొత్తం యూనిట్ నిర్మాణానికి 600 ఎకరాలు , శాస్త్రవేత్తలు, అధికారులు, ఇతర సిబ్బంది నివాస టౌన్‌షిప్ కు మరో 400 ఎకరాలు కేటాయించారు. పుట్టపర్తిలో యుద్ధవిమానాల ప్రాజెక్టు, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు పట్ల ఎల్లెడల హర్షం వ్యక్తం అవుతోంది. పుట్టపర్తికి డీఆర్డీవో భారీ ప్రాజెక్ట్.. రక్షణ రంగంలో ఏపీ నయా రికార్డ్ గా భావిస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడి విధానాలతో కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడి విధానాలతో కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. గత 23 నెలల్లో లక్షల కోట్ల పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలతో దూసుకుపోతున్న ప్రభుత్వం తాజాగా రాయలసీమలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్డీవో ఆధ్వర్యంలో యుద్ధ విమానాల ప్రాజెక్టు ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందుకోసం దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా స్థానికులకు భారీగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెబుతున్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి సమీపంలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు దేశ రక్షణ రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కించనుందని విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమి, మౌలిక వసతులను సమకూర్చుతోంది. మే 15న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా పుట్టపర్తి ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ కు భూమి పూజ చేయనున్నారు. విమానాశ్రయం రన్ నిమిత్తం 150 ఎకరాల భూమి, అదనంగా టౌన్ షిప్, శాటిలైట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి 200 ఎకరాలు, ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీకి కేటాయించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో పుట్టపర్తి ఆధునిక యుద్ధవిమానాల అభివృద్ధికి ముఖ్య కేంద్రంగా మారనుందని చెబుతున్నారు. కేంద్ర రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సమన్వయంతో ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పుట్టపర్తి ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ లో ఐదవ తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టుతోపాటు అనుబంధంగా వచ్చే పరిశ్రమల ద్వారా సుమారు లక్ష కోట్ల పెట్టుబడులు సమకూరుతాయని భావిస్తున్నారు.ఏది ఏమైనా కరువు, నిరుద్యోగం తో విలవిల్లాడుతున్న రాయలసీమకు ఈ యూనిట్ ఓ పెద్ద వరంగా చెప్పవచ్చు...కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా ఈ ప్రాజెక్టును తీసుకురావడం పట్ల అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మేడ్ ఇన్ ఆంధ్రా.. భారత్ డిఫెన్స్ రంగంలో ఏపీ సరికొత్త చరిత్ర !!**

ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ దక్కింది. దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకంగా భావిస్తున్న ఐదవ తరం యుద్ధ విమానం 'అడ్వాన్స్డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఆమ్కా) కార్యక్రమానికి సంబంధించిన కీలక కేంద్రం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశ రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో ప్రధాన హబ్‌గా ఎదగబోతోందని నిపుణులు చెబుతున్నారు.

డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ( ఎ డి ఎ) ఈ భారీ ప్రాజెక్టును చేపడుతోంది. ఇక్కడ ఏర్పాటు చేసే ప్రత్యేక సముదాయం ద్వారా భవిష్యత్తు యుద్ధ విమానాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వ్యవస్థల అసెంబ్లీ, సిస్టమ్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా భారత వైమానిక దళం కోసం రూపొందిస్తున్న ఏ ఎం సి ఏ.ఫైటర్ జెట్‌కు ఇది ప్రధాన పరీక్షా కేంద్రంగా మారనుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## అనంతపురము కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి॥-
## సుభాష్‌రోడ్డు, అనంతపురము :ఫోన్ .275475

### బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా మావద్ద "బంగారు నగలు" తాకట్టుపెట్టి ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరిననూ పలుమార్లు కోరిననూ తిరిగి చెల్లించనందులకు దిగువ కనబరచిన షెడ్యూలు ప్రకారం 29-05-2026 మ॥ 3-00 గం॥లకు సుభాష్ రోడ్డు శాఖ ఆవరణంలో వేలం వేయబడును.

**సుభాష్ రోడ్డు బ్రాంచ్, సుభాష్ రోడ్డు**

| క్రమ సంఖ్య | ఖాయదారుని పేరు మరియు చిరునామా | జ్యూవెలరీ లోనూ నెంబరు | అసలు + వడ్డీ |
|---|---|---|---|
| 1 | బి. లక్ష్మీనరసమ్మ w/o బి. హనుమంతప్ప<br>డి. నెం. 5-67, బి. సి. కాలనీ, సెట్టూరు, అనంతపురము | 002016029743 | 40,000/- + వడ్డీ |

**గాంధీబజార్ బ్రాంచ్**

| క్రమ సంఖ్య | ఖాయదారుని పేరు మరియు చిరునామా | జ్యూవెలరీ లోనూ నెంబరు | అసలు + వడ్డీ |
|---|---|---|---|
| 1 | యం. శివమ్మ w/o యం. పుల్లన్న<br>డో. నెం.2/22 ఎ, నరసనాయిని కుంట, అనంతపురము | 003016024896 | 7,000/- + వడ్డీ |
| 2 | యం. దస్తగిరి s/o యం. దస్తగిరి<br>డో. నెం.2-4, చియ్యేడు, అనంతపురము. | 003016026180 | 20,000/- + వడ్డీ |

**వేలం షరతులు:** 1. వేలం నందు పాల్గొనదలచిన వారు. రూ. 10,000/- ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2. హెచ్చు పాటదారుడు మొత్తం అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3. నగల బరువుకు, నాణ్యతకు బ్యాంకు వారికి పూచీ లేదు. 4. ఖాతాదారుల్లో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.5. అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుదినోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును. 6. వేలం పాటలో పాల్గొన దలచినవారు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డుతో రావలెను. 7. వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తమునకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తము రాబట్టుకొనబడును. 8. ఇందలి ఖాతాదారులకు ఎవరికైనా మిగతా అప్పులు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. 9. ఈ ప్రకటనకయ్యే ఖర్చు పైన తెలిపిన ఖాతాదారుల నుండి వసూలు చేయబడును.

**గమనిక:** ఏవిధమైన కారణం చూపకుండానే షరతులు మార్చుకొనుటకు గానీ, వేలం వాయిదా వేయుటకు గానీ, వేలం రద్దు చేయుటకు గానీ బ్యాంకు మేనేజర్ గారికి పూర్తి అధికారం కలదు.

సం/- CEO/ బ్రాంచి మేనేజర్లు

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు... అనాథ ఆశ్రమం అండ.

.....శ్రీ మంజుల వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

---ఒక్కో విద్యార్థినికి 5,000 ఏడు మంది విద్యార్థులకు 35,000 ఆర్థిక సహాయం

---భవిష్యత్తులో "మీకు అమ్మలా" అండగా ఉంటా"... విద్యార్థినిలకు భరోసా

---పేద విద్యార్థినిల ఉన్నత చదువులకు తోడ్పాటుగా సేవా కార్యక్రమం

---చదువుతో పాటు సేవాభావం పెంపొందించుకోవాలని విద్యార్థినిలకు సూచన

---తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష

---విద్యార్థినిల విజయమే సమాజ అభివృద్ధికి పునాది : డాక్టర్ శ్రవణ్

గోరంట్ల మే 13 సీమ వార్త.

గోరంట్ల మండలం కొండాపురం గ్రామపంచాయతీ చింతమానుపల్లి వద్ద ఉన్న శ్రీ మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మంజులమ్మ తనయుడు సమాజ సేవకుడు డాక్టర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఇప్పటికే దాదాపు 56 మంది వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలను హక్కున చేర్చుకొని అన్ని తానై అమ్మలా ఆదరిస్తున్న మంజులమ్మ సేవా కార్యక్రమంలో మరో అడుగు ముందుకేశారు. గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కదిరి వాల్మీకి ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థినిలు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ఎం. హర్షిత, ఎం.భాగ్యశ్రీ, ఎస్. అర్షియా, ఎన్. హరిని, ఎస్.శ్రుత ,స్పందన, కావ్య.వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి వారితోషకంగా ఒక్కో విద్యార్థినికి రూ.5,000 చొప్పున మొత్తం ఏడు మంది విద్యార్థినిలకు రూ.35,000 అందజేశారు.అనంతరం ఆశ్రమ నిర్వాహకురాలు మంజులమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినిలకు సూచించారు. భవిష్యత్తులో కూడా మీ చదువు కోసం నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, మీరందరూ నా బిడ్డలేనని, మీకు నేను అమ్మలాంటిదాన్నని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చని ఆమె భరోసా ఇచ్చారు.డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు నలుగురికి సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని తెలిపారు. ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంపంగి గోవర్ధన్, అనిత, ఆశ్రమంలోని వృద్ధులు, విద్యార్థినిల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే నిరంతర కృషికి ఫలితం:

# అశ్వర్థ ఆలయానికి రూ.7 కోట్ల నిధుల మంజూరు

తాడిపత్రి మే 13 సీమ వార్త:

పెద్దపప్పూరు మండలంలో వెలసిన ప్రఖ్యాత అశ్వర్థ ఆలయ అభివృద్ధికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది. ఆలయ అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్ల నిధులను మంజూరు చేసింది.
మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చొరవతో కూటమి ప్రభుత్వం ఈ నిధులను కేటాయించింది. మంజూరైన నిధులతో ఆలయంలో మూడు రాజగోపురాల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆదాయం తక్కువగా ఉన్న మా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.7 కోట్లు సాధించారు. ఆయన కృషి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైంది. భక్తుల తరపున ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఆదాయం తక్కువగా ఉండి అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఫైళ్లను ఫాలోఅప్ చేసి నిధులు సాధించారు.
నిధుల మంజూరుతో ఆలయ ప్రాంతంలో భక్తి వాతావరణం మరింత పెరగనుందని స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ చలభమల్లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి వల్ల తాడిపత్రి ప్రాంతానికి మరింత గుర్తింపు వస్తుందని చెబుతున్నారు.



# కంటి క్యాన్సర్ పై అవగాహన ఎంతో అవసరం

- రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డా.సంకారపు నరసింహులు

ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :




ప్రజలు అందరూ కూడా కంటి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ కంటి క్యాన్సర్ అవగాహన భాగంగా వారు విషయాలను తెలియజేశారు. చిన్నపిల్లలకు వచ్చే క్యాన్సర్లలో కంటి క్యాన్సర్ ముఖ్యమైనది అని, సాధారణంగా పుట్టిన బిడ్డ నుండి రెండేళ్ల వయసు లోపల ఈ వ్యాధి వస్తుంది అని తెలిపారు. తల్లిదండ్రుల నుండి వచ్చే జన్యు మార్పుల వలన ఈ క్యాన్సర్ వస్తుందని, కంటిలోని రెటీనాలో ప్రారంభమై కంటిలోని అన్ని భాగాలలో వ్యాపిస్తుందని తెలిపారు. కంటి నరము ద్వారా మెదడుకు కూడా చేరుతుందని తెలిపారు. మొదట్లో కంటి యొక్క నల్ల గుడ్డులోని కంటిపాపలో తెల్లటి చుక్కగా కనిపిస్తుందని, కంటిలోని ఈ మార్పును ప్రథమంగా తల్లి గుర్తించే వీలు ఉంటుందని, గుర్తించిన వెంటనే కంటి డాక్టర్ను తప్పక సంప్రదించాలని తెలిపారు. ఈ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి అని, లేనియెడల ఆలస్యమైతే కంటిని తొలగించడమే కాకుండా మెదడుకు తాగితే ప్రాణాంతకం అవుతుందని తెలిపారు. తొందరగా గుర్తిస్తే చావు తప్పి కన్ను మాత్రమే లొట్టు అవుతుందన్న సామెత నిజమవుతుందన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు



మడకశిర మే 13 సీమ వార్త

పుట్టపర్తిలో ఈ నెల 15న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, ప్రతిష్టాత్మక 'డి ఆర్ డి ఓ ఏరోస్పేస్ హబ్' సభా ఏర్పాట్లపై బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు వివిధ శాఖల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , సీనియర్ నేత పల్లె రఘునాథ్ రెడ్డి , అనంతపురం గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ పాల్గొన్నారు.
రూ. 1 లక్ష కోట్లతో శ్రీ సత్యసాయి జిల్లాలో అడుగుపెడుతున్న ఈ ఏరోస్పేస్ ప్రాజెక్ట్ మన యువతకు వరం. సీఎం పర్యటనలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..




మల్ల మీద పల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

గాండ్లపెంట, మే 13 సీమ వార్త....

మండలంలోని సోమయాజులపల్లి, మల్ల మీద పల్లి గ్రామాల్లో రెండు చోట్ల ప్రభుత్వం రూ .35 లక్షలు చొప్పున చేపట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నూతన భవనాలను బుధవారం కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సోమయాజులపల్లి గ్రామంలో నూతనంగా చేపట్టిన ఆరోగ్య హెల్త్ క్లినిక్ సెంటర్ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ చేపట్టిన నూతన భవనాల గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిధంగా మల మీద పల్లి గ్రామంలో చేపట్టిన నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపిటిసి శ్రీరాములు, సిద్ధారెడ్డి, చిన్నోడు, చంద్ర, తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారులు మారుతి మహేశ్వర్, బాబా ఫక్రుద్దీన్, ఏపీఎం సూర్యనారాయణ, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి బోరును ప్రారంభించిన టిడిపి నాయకులు

అమరాపురం మే 13 సీమవార్త



మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో త్రాగునీటి బోరుబావిని తెలుగుదేశం పార్టీ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు, గౌడ కుంట పంచాయతీ కన్వీనర్ నాగరాజు, పార్లమెంట్ యువత ఉపాధ్యక్షుడు వద్దనకుంట రఘు లు బుధవారం ప్రారంభించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిగా కృషి ద్వారానే త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనకుంట పంచాయతీ మాజీ సర్పంచ్ శకునప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బీటీ చెన్నప్ప మరియు వీరాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు డీలర్ రమేష్ మాజీ డీలర్ రఘు , దేవరాజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# నిరసన కార్యక్రమానికి మద్దతు కోరుతూ మిత్ర యూనియన్ కు వినతి

మడకశిర మే 13 సీమ వార్త




నిరసన కార్యక్రమానికి మద్దతు కోరుతూ మిత్ర యూనియన్కు వినతి పత్రం సమర్పించిన మడకశిర నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మడకశిర డిపోలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు అనేకమార్లు పలు మెమరాండంల ద్వారా యాజమాన్యానికి విన్నవించుకున్నప్పటికీ స్పందించకపోవడంతో 14 ,15 తేదీలలో ఎర్ర బ్యాడ్జిలు , గేట్ మీటింగ్, నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి మిత్ర యూనియన్ అయిన "" ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ "" నాయకులను మద్దతు కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ రంగనాథ్ కి ఆ యూనియన్ సభ్యుల సమక్షంలో మెమరాండం సమర్పించిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో నాయకులు కరియప్ప, ముద్దప్ప , అజీజ్ , అజీత్ తదితరులు వినతి పత్రం సమర్పించారు.

# కొట్టె విజయ భాస్కర్ రెడ్డి ని పరామర్శించిన కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి మే 13 సీమ వార్త:** యాడికి మండలం వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్టె విజయ భాస్కర్ రెడ్డి గుండె శస్త్రచికిత్స అనంతరం అనంతపురం పట్టణంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.
ఈ విషయం తెలుసుకున్న తాడిపత్రి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయనను పరామర్శించారు. విజయ భాస్కర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా విజయ భాస్కర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఎమ్మెల్యే నిరంతర కృషికి ఫలితం:

# అశ్వర్థ ఆలయానికి రూ.7 కోట్ల నిధుల మంజూరు

తాడిపత్రి మే 13 సీమ వార్త:




పెద్దపప్పూరు మండలంలో వెలసిన ప్రఖ్యాత అశ్వర్థ ఆలయ అభివృద్ధికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది. ఆలయ అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్ల నిధులను మంజూరు చేసింది. మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చొరవతో కూటమి ప్రభుత్వం ఈ నిధులను కేటాయించింది. మంజూరైన నిధులతో ఆలయంలో మూడు రాజగోపురాల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆదాయం తక్కువగా ఉన్న మా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.7 కోట్లు సాధించారు.



ఆయన కృషి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైంది. భక్తుల తరపున ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఆదాయం తక్కువగా ఉండి అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఫైళ్లను ఫాలోఅప్ చేసి నిధులు సాధించారు. నిధుల మంజూరుతో ఆలయ ప్రాంతంలో భక్తి వాతావరణం మరింత పెరగనుందని స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ చలభమల్లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి వల్ల తాడిపత్రి ప్రాంతానికి మరింత గుర్తింపు వస్తుందని చెబుతున్నారు.

# వైద్యానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

....ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



తాడిపత్రి మే 13 సీమ వార్త

వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. బుధవారం తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని 19 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.19,03,595 విలువైన చెక్కులను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి పంపిణీ చేశారు. వైద్యానికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ సాయం పెద్ద ఉపశమనం కలిగించింది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ "పేదల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం. ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే వెంటనే నా దృష్టికి తీసుకురండి, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందేలా చూస్తాను. కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను అర్థం చేసుకుని సత్వర సాయం అందిస్తోంది. తాడిపత్రి ప్రజల సంక్షేమే నా లక్ష్యం, ఇందుకోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను."
ఇప్పటి వరకు తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన 545 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4,13,47,361 చెక్కులను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి పంపిణీ చేశారు.

# జయహో భీమా సంకల్ప 1.0 లో టార్గెట్ ను అధికమించాలి..

**- పోస్టల్ సూపర్డెంట్ ఎన్ రెడ్డి భాష**

ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :

జయహో భీమ సంకల్ప 1.0 లో భాగంగా ధర్మవరం సబ్ డివిజన్ కు సంబంధించిన జీడీఎస్ ధర్మవరం హెచ్ ఓ పోస్టల్ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం పోస్టల్ సూపర్డెంట్ ఎన్ రెడ్డి భాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ ఎన్.రెడ్డి భాషా , ఐపీవో విమల్ కుమార్ , ఐపీవో రాజేష్ ,హెడ్ పోస్టుమాస్టర్ విజయ్ కుమార్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ మే నెల 20, 21, 22 తేదీలలో నిర్వహించనున్న "జయహో భీమా సంకల్ప 1.0"లో మనం టార్గెట్‌ను ఎలా అధిగమించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తపాలా ఉద్యోగులకు సీపీఎంజీ కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ నుండి అందిన ప్రశంసా పత్రాలను మన సూపరింటెండెంట్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా మరింత మంది ఉద్యోగులు ఇలాంటి ప్రశంసా పత్రాలు అందుకునేలా కృషి చేయాలని తెలిపారు. టార్గెట్‌ను భారంగా కాకుండా బాధ్యతగా , ఇష్టపడి పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. వారి ప్రేరణాత్మక మాటలతో ప్రతి ఉద్యోగి తమ వంతు బాధ్యతగా లక్ష్యాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




ఈ కార్యక్రమంలో బత్తలపల్లి,ముదిగుబ్బ,తాడిమర్రి, మేడాపురం, ధర్మవరం ఆర్ ఎస్, ధర్మవరం హెచ్ ఓ పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

**- ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**

**- పట్టణ టూ టౌన్ సిఐ రెడ్డప్ప**

ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :

అనంతపురం జిల్లా, ధర్మవరం పట్టణ పరిసర ప్రాంతాలలో వరుసగా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి ఆరు మోటార్ల సైకిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా అనంతపురం పట్టణం ఇటుకలపల్లి కు చెందిన చాకలి మధు, కదిరి పట్టణానికి చెందిన షేక్ ముబారక్ లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులు పాత మోటార్ సైకిల్ లను, బలహీనమైన లేదా చెడిపోయిన, లాక్ ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని డూప్లికేట్ డమ్మీ కీస్ తయారు చేసుకుని దొంగతనాలను చేసేవారని తెలిపారు. తదుపరి వేరే చోట వాటిని విక్రయించే వారిని తెలిపారు. నీతో నిందితులు జల్సాలకు అలవాటు పడి అక్రమంగా డబ్బులు సంపాదించే వారిని తెలిపారు. అదేవిధంగా ధర్మారం కాకుండా పలు కేసులలో కూడా నిందితులుగా ఉన్నారని తెలిపారు. తదుపరి ప్రజలకు ఒక సూచన ఇస్తూ తమ యొక్క వాహనాలను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, బయట పార్కు చేసినటువంటి ద్విచక్ర వాహనాలను నకలు తాళం ఉపయోగించి దొంగతనం చేస్తున్నారన్న విషయాన్ని అందరూ గమనించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు చైన్ లాక్ సహాయంతో రెండు టైర్స్ లాక్కు కూడా చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ద్విచక్ర వాహనమునకు జిపిఎస్ ట్రాకింగ్ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు చట్టపరమైన పత్రాలు లేకుండా ఎటువంటి వాహనాలను కొనుగోలు చేయరాదని తెలిపారు. అలా ఎవరైనా మీ వద్దకు తక్కువ ధరకు పత్రాలు లేకుండా వాహనాలు అమ్మేందుకు వచ్చినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# నీట్ పరీక్షా లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి డిమాండ్**

గుంతకల్ మే 13 సీమ వార్త

దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలలో 20 లక్షలకు మందికి పైగా విద్యార్థులు పరీక్ష రాయడం జరిగింది. పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్షను రద్దు చేయడం జరిగింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందనీ, దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష కు శిక్షణ పొంది పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష పేపర్ లీకేజ్ అయిందని నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందనీ ధ్వజమెత్తారు.. నీట్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే ఈరోజు పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేసి, విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వాళ్ళ ఆశలను పోయే విధంగా చేసిందని ఆయన మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ ను అమ్ముతున్నారని, చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందనీ, దానివల్ల విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వం పై ఆయన ధ్వజమెత్తారు. ఏ న్ టిఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తోంది. కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీట్ ప్రవేశ పరీక్ష పైన ఎంత శ్రద్ధ చూపిస్తుందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి నీట్ ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటన రెండవసారి జరగడం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఏ రాష్ట్రాలకు సంబంధించి ఆ రాష్ట్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో ఎప్పుడూ కూడా నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పేపరు లీకేజ్ కాలేదు కానీ కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ప్రవేశ పరీక్షను డబ్బులకు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా ఈ సంవత్సరం కూడా పేపర్ లీకేజ్ కావడం జరిగిందని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్టిఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# కేంద్ర రక్షణ శాఖ మంత్రి, సీఎం పుట్టపర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పుట్టపర్తి మే13 (సీమవార్త బ్యూరో) :-

ఈనెల 15న శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ముఖ్యమంత్రి సభ విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్,తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సీమ వార్త కార్యాలయ ప్రారంభోత్సవం ఆనందదాయకం అభినందనీయం:

**.....ప్రధాన కార్యదర్శి హరికుమార్.**

నల్ల మాడ మే 13 సీమ వార్త.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా అనుమతితో సత్యసాయి జిల్లా మండల కేంద్రమైన గోరంట్లలో సీమ వార్త దినపత్రిక నూతనకార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందదాయకం అభినందనీయమని ఏ జి టి యు పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీఎస్ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ కదిరి డిపో ప్రచార కార్యదర్శి కే హరికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో సీమ వార్త దినపత్రిక యాజమాన్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొంది కార్యాలయాన్ని ప్రారంభించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సీమ వార్త యాజమాన్యానికి స్థానికంగా ఎన్నో ఒడిదలకు ఎదురైనా పట్టుకొని ఉన్నది ఉన్నట్లు వార్తలు రాసి ప్రజల మన్నలను పొందడశీ అభినందనీయమన్నారు. కదిరి నరసింహ స్వామి ఆశీస్సులతో సీమ వార్త దినపత్రిక దిన దిన అభివృద్ధి చెంది రెండు రాష్ట్రాల్లో కార్యాలయాలు ప్రారంభించాలని దేవుణ్ణి వేడుకున్నారు. కార్యాలయం ప్రారంభించిన సీమ దినపత్రికి యాజమాన్యం ఈశ్వర్ కి మరోసారి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# టిడిపి సోషల్ మీడియా కార్యకర్తకు సేల్ ఫోన్ వితరణ.

పెనుకొండ మే13 సీమవార్త

పట్టణానికి చెందిన యూనిట్ ఇన్ చార్జి సాయి రమేష్ కు బుధవారం కన్వీనర్ శ్రీరాములు రూ.20000లు విలువ చేసే ఫోన్ ను వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సమాచార కార్యకర్తగా మరియు సోషల్ మీడియా పట్టణ విభాగం లో మంచి ప్రతిభ కనబరుస్తూ కార్యకర్తలను ప్రోత్సహించడం చాల సంతోషంగా ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో సోషల్ మీడియా కార్యకర్తల పాత్ర కీలకమన్నారు. అనంతరం సోషల్ మీడియా కార్యకర్త మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ప్రోత్సహిస్తున్న కన్వీనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



మడకశిర మే 13 సీమ వార్త

నియోజకవర్గం బుధవారం జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. మండల పరిధిలోని భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ అక్క కూతురు శిల్ప వెడ్స్ అంజి వివాహ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఈరలక్కప్ప , మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి , మండల కన్వీనర్ శ్రీరాములు,పట్టణ కన్వీనర్ ఓం కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర పంచాయతీ వింగ్ నాగభూషణ్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, పట్టణ నాయకులు ఎస్.బాబు, లక్ష్మీనారాయణ, ఓబులేష్, బుల్ల సముద్రం పంచాయతీ రైతు అధ్యక్షులు రామకృష్ణ, సురంగల నాగరాజు, హరిసముద్రం మూర్తి, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ



మడకశిర మే 13 సీమ వార్త,

పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు తమ్ముడు వివాహము జరిగింది. ఈ వివాహ వేడుకలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ ధోని శ్రీనివాస్ మూర్తి, పట్టణ కన్వీనర్ నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, క్లస్టర్ ఇంచార్జ రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హెచ్.బి నరసే గౌడ్

మడకశిర మే 13 సీమ వార్త

అనంతపురం జిల్లా పామిడిలో బుధవారం జరిగిన ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మరియు వైఎస్ఆర్సీపీ నేత పామిడి వీరాంజనేయ కుమార్తె లిఖిత వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి హెచ్ బి నర్సేగౌడ్ , నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర రెడ్డి , నంద్యాల మాజీ ఎంపీ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## నూతన ఎస్బిఐ రీజినల్ మేనేజర్ గా కె రమేష్ బాబు

**ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :**



నూతన ఎస్బిఐ రీజినల్ మేనేజర్ గా కె. రమేష్ బాబు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరు అనంతపురం నుంచి బదిలీగా ధర్మవరం కు రావడం జరిగింది. గతంలో ఉన్న శశిధర్ అనంతపురంకు బదిలీ అయ్యారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ బ్యాంకు కస్టమర్లకు అన్ని విధాల తన సహాయ సహకారాలను అందిస్తానని, వారి అభివృద్ధి బాటే మా లక్ష్యము అని తెలిపారు. బ్యాంకు కస్టమర్లకు ఎటువంటి సమస్యలు ఎదురైనను తాను పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు ఎన్నో రకాలుగా కస్టమర్లకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఆ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## ఘనంగా భగవద్గీత పారాయణం



**ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :**

పట్టణంలోని కొత్తపేట గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి సంపూర్ణ భగవద్గీత పారాయణం ఉదయం నుండి రెండు గంటల పాటు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ భగవద్గీత మొదటి అధ్యాయం నుండి 18 వ అధ్యాయం వరకు మొత్తం 700 శ్లోకాలను పారాయణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు, దత్త భక్తులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తాం

**- స్పందన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా**

**ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :**



ధర్మవరం తో పాటు పరిసర ప్రాంతంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని స్పందన ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్ ,డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగాలు చేయని పేద ఎస్సీ, ఎస్టీ తల్లిదండ్రుల పిల్లలకు, వారి చదువుల కోసం మా స్పందన ఆసుపత్రి తగిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. అర్హులైన వారు తగిన ఆధార పత్రాలతో తమ చిరునామా, ఫోన్ నెంబర్ తో హాస్పిటల్ లో రిసెప్షన్ లో ఈ నెల అనగా మే 20వ తేదీ లోపల అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## లేగ దూడల ప్రదర్శన

**- జిల్లా పశు గనాభివృద్ధి అధికారి వెంకటేష్**

**ధర్మవరం రూరల్ మే 13 సీమవార్త :**



మండల పరిధిలోని రావులచెరువు గ్రామం లో జిల్లా పశుగానబీవృధి సంస్థ వారి ఆధ్వర్యంలో లేగ దూడల(పెయ్యా దూడలు) ప్రదర్శన నిర్వహించడం జరిగిందని జిల్లా వాసు గణాభివృద్ధి అధికారి వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా సుమారు 37 దూడలు ఈ శిబిరమునకు పాడి రైతులు తీస్కొని రావడం జరిగింది అని తెలిపారు.వచ్చినట్వాంటి లేగ దూడలకు నట్టల నివారణ తాగించి, ప్రతి దూడకు ఖనిజ లవన మీశ్రమ బ్లాకలను, కాల్షియం టానిక్ లను ఉచితంగా అందచేయటం జరిగింది అన్నారు.అంతే కాక పాల్గొనినా ప్రతి ఒక్క రైతుకు ప్రోత్సాహక బహుమతులు అందచేయటం జరిగింది అని తెలిపారు. దీనిలో మొదట విజేత గా జి. రమణరెడ్డి ఆవు దూడ, రెండవ విజేతగా వెంకట రాముడు ఆవు దూడ, మూడవ విజేత గా బి. వీరనారప్ప లేగ దూడలకు ప్రోత్సహక బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి పద్మాలత , చింతలపల్లి పశువైద్యదికారి శేఖర్, డాక్టర్. శ్రీకాంత్, గ్రామ నాయకులు చెన్నా రెడ్డి, మాధవ రెడ్డి, గ్రామ పాడి రైతులు, పశు వైద్య సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమంను విజేయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**మడకశిర మే 13 సీమ వార్త**



స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం పుట్టపర్తి లో జరుగు పర్యటన ను విజయవంతం చేయాలని అగలి మండల కన్వీనర్ తిప్పేస్వామి, ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచు యాదవ్, సింగల్ విండోఅధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి రెండు ఆర్టీసీ బస్సులను కేటాయించడం జరిగింది. కావున ఆగలి మండలం నుంచి ప్రతి గ్రామపంచాయతీ నుంచి పది మందికి చొప్పున జన సమీకరణ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఆదేశాలకు అనుగుణంగా మండల అభివృద్ధి అధికారి గంగాధర్ ఆదేశాల మేరకు అందరు క్షేత్ర సహాయకులు శు క్రవారం ఉదయం 6 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బస్సులు అందుబాటులో ఉంటాయి కావున జన సమీకరణ చేసి ముఖ్య నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా వారు తెలిపారు.

## ఆజ్మ ఇంట.. హాజీ ల ప్రార్థనలు.

**----- హజ్ యాత్రకు వెళుతున్న హాజీలకు ఘన సన్మానం**

**--------శుభాకాంక్షలు తెలిపిన షేక్ అజ్మతుల్లా కుటుంబసభ్యులు**



**గోరంట్ల, మే 13 సీమ వార్త**



గోరంట్ల మండలం నుండి దాదాపు 20 మంది హాజీలు ముస్లిం ల పవిత్ర స్థలం హజ్ యాత్రకు వెళుతున్నారు, ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా స్వగృహంలో హాజీలకు తేనీటి విందు ఏర్పాటు చేశారు,అలాగే ముస్లిం మత గురువులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అలాగే హజ్ యాత్రకు వెళుతున్న హాజీలకు అజ్మతుల్లా అధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు, ప్రతి ఒక్కరిలో శాంతి శాంతి సౌభాతృత్వం వెల్లివిరియాలన్నారు, హజ్ యాత్రకు వెళుతున్న హాజీలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా హసన్ తౌహీద్, ముజిబ్ రెహమాన్,మొహ్మద్ ముసా, సర్ఫుద్దీన్, మునావర్, శంషీర్, ఇనాయతుల్లా, అబూ సయ్యద్ మౌలానా, డైరెక్టర్ నబీ రసూల్, సైపుల్లా, అలీఖాన్, అబ్దుల్ రషీద్,సుబహాన్, షంషీద్దీన్, ఉస్మాన్ ఖాన్, మహబూబ్ బాషా,అబ్దుల్ రజాక్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు .

## శుభ కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు



**మడకశిర మే 13 సీమ వార్త**

నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మమండలంలో బుధవారం జరిగిన ఓ నీల ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప . గుడిబండ మండలంలోని మాజీ రిపోర్టర్ , ఎం టి ఎస్ ఉపాధ్యాయుడు నంజుండప్ప కుమార్తె ఓ నీల ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన సమన్వయకర్త ఈరలక్కప్ప తో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, గుడిబండ మండల్ మాజీ సర్పంచ్ కరుణాకర్, గుడిబండ మండల్ కన్వీనర్ డియల్ ఎంజా రే గౌడ్, అమరాపురం మండల కన్వీనర్ త్రీలోక్, గుడిబండ మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరవ్వడం జరిగింది.

## పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ కేంద్రం

**- రూ.లక్ష కోట్ల భారీ డిఫెన్స్ ప్రాజెక్టు - వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు**

**...పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**పుట్టపర్తి మే13 (సీమవార్త బ్యూరో) :-**

సత్యసాయి జిల్లా పుట్టపర్తి దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా అవతరించబోతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాల్లో రూ. లక్ష కోట్ల వ్యయంతో ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కావడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సత్యసాయి బాబా ఆశీస్సులతో భారత రక్షణ రంగానికి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సత్యసాయి జిల్లాకు రావడం ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా ఆమడగూరు మండలంలో 5 వేల మెగావాట్ల సామర్థ్యంతో రూ.51 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్ పవర్ ప్రాజెక్టు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు తీసుకురానుందని అన్నారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకురావడంలో కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 15న పుట్టపర్తిలో జరగనున్న యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సీఎం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా అధికారులు బుధవారం పరిశీలించారు.

## పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ర్యాలీ



**లేపాక్షి సీమ వార్త మే 13 :**



లేపాక్షి మండల కేంద్రంలోని నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించినటువంటి పవన్ 588 మార్కు లు సాధించి లేపాక్షి మండలంలోని ద్వితీయ స్థానం పొందారు. పాఠశాల లో ప్రథమ స్థానం అలాగే హరీష్ కుమా ర్ 585, జి. నితిన్ కుమార్ 578 ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారు. పాఠశాలలోని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో బుధవారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులనుమండల విద్యాశాఖ అధికారి -1 ఎస్.నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి 2 - కుల్లా యప్ప , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ సన్మానించడం జరిగింది. అలాగే ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా ఒకటవ తరగతి ఆరవ తరగ తిలో విద్యార్థులను చేర్పించడం జరిగింది.

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన



ఓబుళదేవరచెరువు: వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు (ఏప్రిల్14)సీమవార్త :**

ఇనగలూరు ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీ మహిళలు ఖాలీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప మాట్లాడుతూ... దుర్గమ్మ గుడి సమీపంలోని తాగునీటి పథకానికి ఉన్న విద్యుత్ మోటారు,పైపులు పూర్తిగా తొలగించేశారు. అలాగే మారెమ్మ గుడి వద్దనున్న మోటర్ కు మరమ్మత్తు గురైంది.గత మూడు నెలలుగా కాలనీ ప్రజలు తాగునీటి కోసం కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,నీటి సమస్య విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన చెప్పారు.నీటి సమస్యను పరిస్కరించాలని ఎంపిడిఓ కార్యాలయ ఏఓ రమణ నాయక్ కు ఓవినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు శ్రీలత, గంగులమ్మ,అనిత నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రికి వెళ్లే రహదారిలో వీధి దీపాలు లేక ఇక్కట్లు

**నల్లమాడ:మే13 (సీమవార్త):**



మండల కేంద్రమైన నల్లమాడలోని ఉన్న 30 పడకల ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలు వారి సహాయకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పుట్టపర్తి ప్రధాన రహదారి నుండి ఆసుపత్రికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో అక్కడ విషపురుగులు,విష సర్పాలు సంచరిస్తున్నాయని, రాత్రి అయిందంటే ఆ రోడ్డు మొత్తం చిమ్మ చీకటి అయి రోగులు,సిబ్బంది,ఆ రహదారిలో నడుచుకుంటూ వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు.దీంతో ఈ రహదారిలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తే విషపురుగుల ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటికైనా అధికారులు,నాయకులు స్పందించి ఈ రహదారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆసుపత్రికి వచ్చే రోగులు,మండల ప్రజలు కోరుతున్నారు.

## పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

**అమరాపురం మే 13 సీమవార్త**



మండలం పరిధిలోని అగ్రహారం గ్రామంలో మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ సోదరుడు రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్ ఆ కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ సోదరుడు రమేష్ మరణించినట్లు తెలుసుకున్న సింగల్ విండో ప్రెసిడెంట్ మృతుడి భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. టిఎన్టియుసి కార్యదర్శి మంజన్న, నాగేంద్ర రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి బుజ్జి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# ఆర్ సెట్ ద్వారా 70 రకాల శిక్షణలు కల్పిస్తాం...

## ...డైరెక్టర్ శాంతి ప్రియ

పుట్టపర్తి మే13 (సీమవార్త బ్యూరో) :-

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిధిలో ఏర్పాటుచేసిన ఆర్ సెట్ ద్వారా యువతి యువకులకు, నిరుద్యోగులకు 70 రకాల శిక్షణలు కల్పిస్తామని సంస్థ డైరెక్టర్ శాంతి ప్రియ పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో ఈ శిక్షణా కేంద్రం ప్రారంభమైందని ఇప్పటివరకు దాదాపు 15 రకాల శిక్షణలు యువతి యువకులకు అందజేశామన్నారు. వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు కలవారికి, వారు స్వసక్తిగా ఎదగడానికి మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంకు సౌజన్యంతో శిక్షణలు ఇస్తామన్నారు. ఈ శిక్షణలో అన్ని రకాల వసతి సదుపాయలతో పాటు ఉచితంగా శిక్షణ ఉంటుందన్నారు. మగ పిల్లలకు ఎలక్ట్రిషన్, ప్లంమింగ్, సీసీటీవీ కెమెరాల ఇన్స్టాలేషన్ మరియు సర్వీస్, ఏసీ మెకానిక్, ఫోటో మరియు వీడియోగ్రఫీ, మోటార్ రివైండింగ్ తోపాటు డ్రైవింగ్, పుట్టగొడుగుల పెంపకం, పశు పోషణ లాంటి వాటిపై శిక్షణ కల్పిస్తామన్నారు.




ఆడపిల్లలకు జ్యూట్ బ్యాగుల తయారీ, టైలరింగ్, బ్యూటిఫికేషన్, చేనేత మగ్గాలు, పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, కొవ్వొత్తుల మరియు పచ్చళ్ళ తయారీ ఇలాంటి వాటిపై శిక్షణలు ఇస్తామన్నారు. జూట్ బ్యాగుల తయారీ శిక్షణ నేడు ఒక బృందానికి పూర్తి అవుతుందని, పదవ తరగతి, ఇంటర్ చదివిన తరువాత చదువుకోలేని వారికి ఉచిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వాసులై ఉండి రేషన్ కార్డు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. వివిధ రకాల వాటిలో శిక్షణలు పొందిన తరువాత సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, ఆ సర్టిఫికెట్ ద్వారా బ్యాంకులలో రుణాలు పొందవచ్చునన్నారు. శిక్షణ పొందిన వారికి రుణాలు లభించేలా సహకరిస్తామని, శిక్షణ పొందిన వారిని రెండు సంవత్సరాలపాటు పర్యవేక్షిస్తామన్నారు. ఆర్ సెట్ సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కూడా కేటాయించిందని, త్వరలో భవన నిర్మాణాలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లాలోని యువతీ యువకులు ఆర్ సెట్ ద్వారా తమకు నచ్చిన విధానంలో శిక్షణ పొంది బ్యాంకు ద్వారా రుణాలు పొంది తమ కాళ్లపై తాము నిలబడాలని సూచించారు.

# కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష

పుట్టపర్తి మే13 (సీమవార్త బ్యూరో) :-

ఈ నెల 15న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ సెక్టార్ అధికారులతో సమీక్షించారు. బుధవారం ఈ సందర్భంగా సత్యసాయి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన బందోబస్తు చర్యలు, కాన్వాయ్ రూట్లలో అమలు చేయాల్సిన భద్రతా ఏర్పాట్లు, సభా ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గాలను ముందస్తుగా పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. విఐపీ, వివిఐపీ వాహనాలు, ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సభా ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి





భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సభ ఏర్పాట్లు పరిశీలన సభా స్థలాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఇంచార్జ్ పోలీస్ అధికారులతో కలిసి సభ ప్రాంగణంలో వేదిక ఏర్పాట్లు, వివిఐపి, వీఐపీ, ఎంట్రీ, పార్కింగ్ ప్రాంతాలు, భారీకేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ భద్రత పరమైన ఏర్పాట్లును పరిశీలించారు. సభా ప్రాంతంలో విఐపి లు పబ్లిక్ కు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే రాష్ట్ర మంత్రి లోకేష్ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానం ద్వారా మధ్యాహ్నం 2.50 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం కాన్వాయ్ ద్వారా రోడ్డు మార్గాన బత్తలపల్లి లోని ఆర్ డి టి హాస్పిటల్ లో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, కాన్వాయ్ మార్గం, విధులు నిర్వహించే సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, డీఎస్పీలు నరసింగప్ప, శివన్నారాయణ స్వామి, కేవీ మహేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సి ఐ వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, సంబంధిత సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు బహుమతులు అందజేసిన రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

టి సుండుపల్లె మే 13 సీమ వార్త

మండల పరిధిలోని రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మండలం లో పర్యటిస్తూ పలు ప్రభుత్వ మరియు సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులను అభినందించి ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థుల కృషిని ప్రశంసించిన ఆయన, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదే విధంగా తన సొంత నిధులతో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు మంజూరు చేసి పంపిణీ చేయడం ద్వారా వారికి అండగా నిలిచారు. అనంతరం నిర్వహించిన కిషోర వికాసం మరియు బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చమర్తి జగన్ మోహన్ రాజు యువతకు



దిశానిర్దేశం చేశారు. బాలికలు తమ కలలను నెరవేర్చుకునే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్య ద్వారానే సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అలాంటి చర్యలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ



కుమార్తెల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అంతకుముందు, కోటూరు శ్రావణి అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

నల్లమాడ:మే13 (సీమ వార్త):

మండల పరిధిలోని గోపేపల్లి గ్రామానికి చెందిన చెరువు షకినా( 35) ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు నల్లమాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వారు తెలిపిన వివరాల మేరకు గత నెల ఏప్రిల్ ముదిగుబ్బ మండలం, దొరిగిల్లు వద్ద రోడ్డు ప్రమాదంలో కుమారుడు చెరువు హైదర్ బాషా మృతి చెందడంతో అప్పటినుంచి ప్రతిరోజు తల్లిగా షకినా కొడుకు లేని జీవితం బ్రతకడం నాకెందుకు అని ప్రతిరోజు కొడుకును గుర్తు చేసుకుంటూ ఉండేదని,కుటుంబ సభ్యులము ఆమెను ఓదార్చే వారమని గోపేపల్లి నుంచి పని నిమిత్తం నల్లమాడకు రావడం జరిగిందని.ఇంటిలో ఎవరు లేని సమయం చూసి ఇంటిలో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు వెంటనే ఇంటి సమీప పరిసర ప్రాంతాల వారు వచ్చి ఫ్యానుకు వేలాడుతున్న షకినాను దింపి నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్ల తెలియజేశారని అలాగే పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ప్రజా ఫిర్యాదుతో చర్యలు: తాడిపత్రిలో అనధికార రక్త పరీక్ష కేంద్రం మూసివేసిన డీఎంహెచ్వో బృందం

తాడిపత్రి మే 13 సీమ వార్త :

తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డులో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సూర్య రక్త పరీక్ష కేంద్రాన్ని జిల్లా డీఎంహెచ్వో అధికారులు బుధవారం మూసివేశారు.
ఈ సందర్భంగా ఇన్చార్జి డీఎంహెచ్వో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, యల్లనూరు రోడ్డులోని సూర్య రక్త పరీక్ష కేంద్రం అనుమతులు లేకుండా నడుస్తోందని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు అధికారులు కేంద్రాన్ని పరిశీలించగా అనుమతులు లేవని తేలడంతో వెంటనే మూసివేత చర్యలు చేపట్టామని వివరించారు. ఈ తనిఖీల్లో జిల్లా డీఎంవో అధికారి ఈ. నాగరాజు, డిప్యూటీ డీఎంవో అధికారి లక్ష్మీనారాయణ, డాక్టర్ సుమన్ పాల్గొన్నారు.




## నూతన గృహప్రవేశ వేడుకలో టిడిపి యువ నాయకులు గుట్ట బాబు

రాయచోటి మే 13సీమ వార్త

రాయచోటి కొత్తపేట లో జరిగిన కొండూరు సాయికుమార్ రాజు నూతన గృహప్రవేశ మహోత్సవంలో టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి ప్రవేశించిన కొండూరు సాయికుమార్ రాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుని ఆశీస్సులతో ఈ గృహం సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలు, ఐశ్వర్య సమృద్ధులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ద్వారకనాథ్ రెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, రవీంద్ర రాజు, రఘురాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బాల బాలికలకు వికాసం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు



టి సుండుపల్లి మే 13 సీమ వార్త

మండల కేంద్రంలోని వెలుగు డి.ఆర్.డి.ఏ భవనంలో నిర్వహించిన కిషోరి వికాసం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సమగ్ర వికాసమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాల బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత మరియు అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థినీలకు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చప్పిడి రమేష్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు అమర్నాథరెడ్డి, సుబ్బరామయ్య, ఎంఈఓ-2 రవి నాయక్, డాక్టర్ దిలీప్ కుమార్, సీడీపీఓ రాజమ్మ, సూపర్వైజర్లు విజయలక్ష్మి, సుశీల, తులసి, టీడీపీ సీనియర్ నాయకులు యూనియన్ భాషా, వెలుగు ఏపీఎం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## మక్కా మసీదు అభివృద్ధికి రూ. 2.50 లక్షలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి



బళ్లారి, మే 13 సీమవార్త:

బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి బుధవారం నాడు నగరంలోని చారిత్రక మక్కా మసీదును సందర్శించి, ఆ మసీదు అభివృద్ధి పనుల కోసం స్వయంగా రూ. 2.50 లక్షల విరాళం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మసీదు నిర్వహణ మండలి సభ్యులు మరియు స్థానిక నాయకులతో మాట్లాడుతూ, మతపరమైన ప్రదేశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, సమాజంలో సామరస్యం మరియు సహజీవనం మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే భరత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యులు కుబేర, వార్డు నాయకులు పరశురాముడు, దేవి నగర్ హొన్నూరప్ప, హొన్నప్ప, అర్షద్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహణ

యాడికి మే 13 ( సీమ వార్త )

యాడికి మండల పరిధిలోని నిట్టూరు రైతు సేవా కేంద్రంలో పిఎండిఎస్ కార్యక్రమంపై గ్రామ రైతులకు గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలకరి వర్షాలకు ముందే బీజామృతం,ఘనజీవామృతంతో విత్తనాలు వేయడం ద్వారా తక్కువ వర్షపాతంతో కూడా మంచి దిగుబ డులు సాధించి ఏడాది పొడవునా ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఈ విధానం రైతులకు ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామంలో రైతులను ఈ పద్ధతిపై ప్రోత్సహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు



## దేశం సుభిక్షంగా ఉంటే, మనమందరం సుసంపన్నంగా ఉండగలం - మీనల్లి తాయన

**బళ్లారి, మే 13 సీమవార్త:**



దేశ ప్రజల అభివృద్ధి కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బంగారం కొనుగోలుకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సరికాదని జెడిఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీనల్లి తాయన అన్నారు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా సరే, అది దేశ ప్రజల అభివృద్ధికి మద్దతుగానే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై ఒక ప్రకటన చేస్తూ, ప్రధానమంత్రి మోదీ తీసుకునే ఏ నిర్ణయమైనా దేశాభివృద్ధి కోసమే, దేశ ప్రజల శ్రేయస్సు కోసమే ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు. మోదీ తీసుకున్న నిర్ణయాన్ని మనమందరం స్వాగతించి, గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. 1967లో ఇందిరా గాంధీ కూడా ఒక ప్రకటన చేస్తూ, బంగారం కొనుగోలును మానుకోవడం ఒక 'జాతీయ క్రమశిక్షణ' అని పేర్కొంటూ, ప్రజలకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని నాయకులు మర్చిపోకూడదని ఆయన గుర్తుచేశారు. సాధ్యమైనంత వరకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' (ఇంటి నుంచే పని) విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఏడాది పాటు బంగారం కొనుగోలును వీలైనంత తగ్గించుకోవాలని, పెట్రోల్ మరియు డీజిల్ వినియోగాన్ని తగ్గించి, మెట్రో మరియు ప్రజా రవాణా వ్యవస్థలను వినియోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే వంట నూనెల వినియోగాన్ని తగ్గించుకోవడం, రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి సహజ వ్యవసాయం వైపు మొగ్గు చూపడం, విదేశీ బ్రాండ్ ఉత్పత్తులను తగ్గించి స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువగా వినియోగించడం, కనీసం ఒక సంవత్సరం పాటు విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండటం వంటి అంశాలను పాటించాలని ఆయన కోరారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం ఈ సూచనలన్నింటినీ పాటించాలని, కాంగ్రెస్ పార్టీ చేసే రాజకీయ ప్రకటనలను పట్టించుకోకూడదని ఆయన ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## తాంద్ర విక్రమ్ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



**యాడికి మే 13 ( సీమ వార్త )**

యాడికి మండల కేంద్రానికి చెందిన కీ "శే"తాంద్ర శ్రీనివాసులు కుమారుడు తెలుగు యువత నాయకుడు తాంద్ర విక్రమ్ కుమార్ వెంకట జాహ్నవి వివాహ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుకలకు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది నారాయణ, విజన్ విశ్వనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రన్న పర్యటన ఏర్పాట్ల పల్లె...!

**పుట్టపర్తి, మే 12: సీమ వార్త**

ఈ నెల 15న పుట్టపర్తిలో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.పుట్టపర్తిలో సీఎం సభ, పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు జేసీ మంత్రి మౌర్య భరద్వాజ్ ,ఏఎస్పీ అంకిత సూరానా, జిల్లా అధికారులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. సీఎం సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం పర్యటనను విజయవంతం చేయాలని మున్సిపల్ మెప్మా గ్రామైక్య సభ్యులు, కూటమి పార్టీల నాయకులతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి పుట్టపర్తి కేంద్ర బిందువుగా మారబోతుందని అన్నారు. లక్ష కోట్లతో యుద్ధ విమానాల విడిభాగాల తయారీ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో గర్వ కారణమన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల పుట్టపర్తి ప్రాంతంలో సుమారు 20వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో పుట్టపర్తి ప్రాంతంలో పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేయడానికి అత్యంత కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనతో పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి, భారీ ఎత్తున ప్రజలను సమీకరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సు , డి.ఎస్.పి నారాయణస్వామి, డీఎస్ఓ వంశీకృష్ణ, ట్రాన్స్కో ఎస్సీ మోషేష్ , డిపిఓ సమత ,ఈఈ శివరాముడు ,ఇతర అధికారులు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, రత్నప్ప చౌదరి ,ఎల్ఐసి నరసింహులు ,శ్రీరామ్ రెడ్డి , బెస్త చలపతి , ఒలిపి శ్రీనివాసులు, సలాం ఖాన్ , బేకరి నాయుడు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

**హైదరాబాద్** : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు.పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బిఎన్ ఎస్ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.

# “మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలి”

--మహిళా సంఘాల యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

--చంద్రబాబు చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం

--నెక్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ బండ్ల పంపిణీ

**కళ్యాణదుర్గం, మే 13, సీమ వార్త**






ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదిగి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం తీసుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపునిచ్చారు. బుధ వారం ప్రజావేదికలో సెర్ప్ పీడీ శైలజ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని 209 మంది గ్రామ సంఘాల (వీఓఏ) యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు అందాల్సిన స్త్రీనిధి రుణాలు రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. దేశంలో మహిళా సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పొదుపు, ఆర్థిక క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. అవసరం లేని ఖర్చులను తగ్గించి పొదుపు అలవాటు పెంపొందించు కోవాలని మహిళలకు సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇప్పటివరకు మహిళా సంఘాలకు సుమారు రూ.200 కోట్ల రుణాలు అందించామని, వాటిని భవిష్యత్తులో రూ.500 కోట్లకు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మహిళా సంఘాల యానిమేటర్లకు అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు ప్రజాసేవకు ఉపయోగ పడాలని, పిల్లల వినోదం కోసం కాకుండా బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమన్వయంతో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని, మహిళా సంఘాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. అనంతరం కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు నెక్ (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన ఎగ్ కార్ట్ ఫాస్ట్ ఫుడ్ బండ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ బండ్లు మహిళల జీవనోపాధి అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ గొళ్ల వెంకటేశులు, కంబదూరు శ్రీరాములు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు:

- వందల కోట్ల విలువైన 11.59 ఎకరాల భూమి స్వాధీనం

**బళ్లారి, మే 13 సీమవార్త:**






నగరంలోని 'అవ్వం బావి' ప్రాంత పరిధిలో ఉన్న భువనగిరి కాలనీ మరియు అశోక్ నగర్ హద్దులలోని సర్వే నంబర్ 348లో గల సుమారు 11.59 ఎకరాల భూమి కర్ణాటక ప్రభుత్వానికి చెందిన ఆస్తి అని, ఈ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా యంత్రాంగం తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. బుధవారం ఉదయం అధికారులు ఆ స్థలంలో తనిఖీ నిర్వహించి, భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు; ఈ భూమి ప్రభుత్వ ఆస్తిగానే నిర్ధారణ అయ్యింది. కొందరు వ్యక్తులు ఈ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని, అక్కడ భవనాలను నిర్మించడానికి మరియు ప్లాట్లను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని అధికారులకు సమాచారం అందినట్లు తెలిసింది.

ఈ నేపథ్యంలో, సంబంధిత ఆక్రమణదారులపై 'కర్ణాటక భూ రెవెన్యూ చట్టం' కింద చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారిపై నేరపూరిత కేసులు కూడా నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఆ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు రాబోయే రోజుల్లో ఒక ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటున్నాయి; ప్రభుత్వ భూములను కొనుగోలు చేసే ముందు ప్రజలు సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో, బళ్లారి జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించే ప్రక్రియ మరింత ముమ్మరమైంది.

# సోషల్ మీడియా పుస్తక విపణికి ద్వారాలు తెరిచింది

సంగమ సాహిత్య పురస్కార ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో ప్రముఖ కవి చంద్ర

**బళ్లారి, మే 13 సీమవార్త:**




పుస్తకాల విక్రయ విపణికి సోషల్ మీడియా ఒక కొత్త ద్వారాన్ని తెరిచింది. పుస్తకాలు కొనే పాఠకులు లేరని ప్రచురణకర్తలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని 'కావ్య మనే ప్రకాశన్'కు చెందిన కవి చంద్ర అభిప్రాయపడ్డారు. నగరంలోని 'జ్ఞానామృత కళాశాల'లో జరిగిన 'సంగమ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం' రెండవ రోజున నిర్వహించిన 'యువ ప్రచురణకర్తల అవగాహన' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పుస్తకాలు కొంటుందనే ఆలోచనను విడనాడి, పుస్తక విక్రయాల కోసం మనమే ఒక పటిష్టమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకోవడం నేటి తక్షణ అవసరమని పేర్కొన్నారు. "మా ప్రచురణ సంస్థ నుండి వెలువడే కొత్త పుస్తకాలకు సంబంధించి మేము 'రీల్స్' (చిన్న వీడియోలు) రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, వాటిని చూసిన పాఠకులు ఆ పుస్తకాలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు." ఈ ప్రయత్నంలో తాము విజయం సాధించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

'కౌడి ప్రకాశన్'కు చెందిన మమత మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆవేదనలను పాఠకులకు పరిచయం చేయడం దిశగా తమ ప్రచురణ సంస్థ ప్రధానంగా కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా కొత్త రచయితలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. 'సంకథన పబ్లిషింగ్'కు చెందిన రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, తమ పుస్తకాలను ప్రచురించడానికి ఎవరూ ముందుకు రానప్పుడు, అనివార్య పరిస్థితుల్లో తామే ప్రచురణకర్తలుగా మారామని తెలిపారు. నేడు ప్రచురణకర్తలు అనేక రకాల సంక్షోభాలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచురణకర్తల ఇబ్బందులను అర్థం చేసుకుని, పుస్తకాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'మించుల్లి పబ్లిషింగ్'కు చెందిన సూర్యకీర్తి మాట్లాడుతూ, తాము తమకంటూ ఒక మిత్ర బృందాన్ని నిర్మించుకున్నామని, ఆ బృందం ద్వారానే పుస్తక విక్రయాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ వేదికపై తెలుగు ప్రచురణకర్తలు శ్రీదివ్య, మల్లికార్జున, శేషు కోర్లపాటి కూడా ఆసీనులయ్యారు. జి.పి. బసవరాజు, ఓ.ఎల్. నాగభూషణస్వామి, మమత అరసికెరె ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యోగానంద రెడ్డి, డాక్టర్ అరవింద్ పటేల్, అమరేష్ నుగడోని, పల్లవ వెంకటేశ, దస్తగిరసాబ్ దిన్ని, టి.ఎస్. గోరవర, శివలింగప్ప హందిహాలు, వీరేంద్ర రవిహాలు, పి.ఆర్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఆగని నేపాలీల ఆరాచకాలు

**హైదరాబాద్ :** రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువక ముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు.మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు.దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదుని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర

**కరీంనగర్** : ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర పేర్కొన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఒపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్, డ్రెస్సింగ్ రూమ్,మహిళా, పురుషుల వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ ఆడించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి,మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.